ప్రజాశక్తి
మంగళవారం 25 జూన్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

అధిష్టానం హామీపైనే ఆశలు

- పార్టీ నేతలకు ఎన్నికల ముందు చంద్రబాబు అభయం
- ఎమ్మెల్సీ లేదా టిటిడి చైర్మన్ పదవిపై నూకసాని దృష్టి
- రాష్ట్ర స్థాయి పదవిపైనే దామచర్ల సత్య యోచన



నూకసాని బాలాజీ దామచర్ల సత్య

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లేని కీలక నేతలకు భవిష్యత్‌లో తగిన ప్రాధాన్యత ఇస్తామని అధినేత చంద్రబాబు ఎన్నికలకు ముందే హామీలు ఇచ్చారు. అలాంటి వారికి ఇప్పుడు నామినేటెడ్ పదవుల్లో ఎలాంటి అవకాశాలు కల్పిస్తారన్నది చర్చగా మారింది. తూర్పునాయుడు పాలెంలో జరిగిన విజయోత్సవ సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మిలతో పాటు పార్టీ విజయానికి అన్ని విధాలా సహకరించిన దామచర్ల సత్యకు ప్రొటోకాల్ దక్కేలా పదవులు ఇప్పించేందుకు అందరం కృషి చేయాలని సూచించారు. దీంతో పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన ముఖ్యనేతలు కూడా ఇప్పుడు పదవులపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఇద్దరు నేతలు కీలకంగా ఉన్నారు. వారిలో పార్టీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, దామచర్ల సత్య ముందున్నారు. పార్టీ అధ్యక్షుడు నూకసాని ఎన్నికల్లో అసెంబ్లీ లేదా పార్లమెంటుకు పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని ▶ 3లో

సముద్రంలో సుడుల వల్లే ప్రమాదాలు 7వ పేజీ

గ్రామ పంచాయతీ కార్యాలయం

కారుమంచి - టంగుటూరు మండలం,

ఆర్.ఓ.సి.నెం:05/2024 **టెండర్ ప్రకటన** **తేది : 24-06-2024**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కారుమంచి గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 29-06-2024 ఉదయం 10-00 గంటల నుండి 11-30 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం లో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **బి.ఖాన్** పంచాయతీ కార్యదర్శి
కారుమంచి గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

సూరారెడ్డిపాలెం - టంగుటూరు మండలం,

ఆర్.ఓ.సి.నెం:02/2024 **టెండర్ ప్రకటన** **తేది : 24-06-2024**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సూరారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2024 ఉదయం 10-30 గంటల నుండి 1-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం లో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	3	రూ 100
2.	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
3.	ఆర్వో ప్లాంట్ ఆపరేటర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
4.	టర్న్‌కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
5.	టర్న్‌కాక్(ఎస్సీకాలనీ)	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
6.	బిలు కలెక్టరు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **షేక్ జాన్‌బాషా,** పంచాయతీ కార్యదర్శి
సూరారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం

వల్లూరు - టంగుటూరు మండలం,

ఆర్.ఓ.సి.నెం:02/2024 **టెండర్ ప్రకటన** **తేది : 24-06-2024**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది.01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2024 ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం లో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	4	రూ 100
2.	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
3.	ఆర్వో ప్లాంట్ ఆపరేటర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
4.	టర్న్‌కాక్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **కె.స్వర్ణకుమార్,** పంచాయతీ కార్యదర్శి
వల్లూరు గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక పూల సుబ్బయ్య కాలనీలోని మునిసిపల్ హైస్కూల్‌లో గత సంవత్సరం పదో తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు 529 సాధించిన డి ఖలీనా, రెండో స్థానంలో 503 మార్కులు సాధించిన రూపశ్రీ లావణ్య, మూడో స్థానంలో 495 మార్కులు సాధించిన షేక్ సాదియాలకు కీ.శే. పూల సుబ్బయ్య కుమార్తె పూల సునందిని, అల్లుడు ఇమ్మడి శ్రీనివాస్ హాజరై నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు ఇలాగే నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ఎస్ఎల్ రవికుమార్ ధన్యవాదాలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దరిమడుగు ఎంపిపి స్కూల్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కె ఎర్రయ్య, కె వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S NO.139/2017

మానస పైభవి .... వాది
V/s
1. కిలారు శ్యామ్ కుమార్ మరియు ఇతరులు
..... ప్రతివాదులు

To: 4వ ప్రతివాది
శాఖమూరి శ్రీనివాసరావు తండ్రి నారాయణరావు,
రాజుపాలెం గ్రామం, మార్టూరు మండలం,
బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో నీకు ఎన్నిసార్లు దావా సమనులు/ నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశం పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై దావాలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టు వారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావాను తేదీ. 26-07-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై పైదావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి B.Sc., BL.,
వాది తరపు న్యాయవాది
అద్దంకి

గ్రామ పంచాయతీ కార్యాలయం,

వింజనంపాడు గ్రామము, యద్దనపూడి (మం), బాపట్ల జిల్లా,

ఆర్.ఓ.సి.నెంబర్ 01/2024 **టెండరు ప్రకటన** **తేదీ: 24-06-2024**

బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలం, వింజనంపాడు గ్రామ పంచాయతీలో తేది. 01-07-2024 సంవత్సరం నుండి తేదీ. 30-06-2025వ సంవత్సరం వరకు ఒక సంవత్సర కాలానికి పనిచేయుటకు గాను ఈ దిగువ తెల్పిన సిబ్బంది పనిచేయుటకు సీలు వేసిన టెండర్లను తేదీ: 29-06-2024 ఉదయం 11.00గం. లకు వరకు ఈ దిగువ సంతకం దారు వద్దగాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని వింజనంపాడు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండర్లను అదే రోజు అదే ప్రదేశములో ఉదయం గం. 12.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా అయిటంకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులో పాల్గొనవచ్చును, ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో దాని టెండర్లు స్వీకరించబడవు. ఏ కారణం చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు చేయటకు పంచాయితీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పనివేళలో అడిగితెలుసుకొనవచ్చును.

వ.సం	సరఫరా వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తంరూ.
1)	తేది: 01-07-2024నుండి 30-06-2025 వరకు టర్న్‌కాక్, నీటి సరఫరా రోజు కూలీ పై పని చేయుటకు	రూ 100/-
2)	తేది: 01-07-2024 నుండి 30-06-2025 వరకు ఎలక్ట్రిషన్ రోజు కూలి పై పనిచేయుటకు	రూ 100/-
3)	తేది: 01-07-2024 నుండి 30-06-2025 వరకు చెరువు కాపలాదారుడు రోజు కూలి పై పనిచేయుటకు	రూ 100/-

గమనిక:- 1. పంచాయితి నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు మాత్రమే చెల్లింపులు చేయబడును.
2. టెండర్లకు సంబంధించిన ఏ విషయంలోనైననూ, ఏ న్యాయస్థానంలో ఫిర్యాదు చేయరాదు.
3. పంచాయితీ కార్యదర్శి గారిచే ఎప్పటికప్పుడు జారి చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.

సం// **మండ్రు తేజశివప్రసాద్**
పంచాయతి కార్యదర్శి, వింజనంపాడు గ్రామ పంచాయతీ, యద్దనపూడి మండలం.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా,మార్టూరు మండలం, మార్టూరు సమీపంలో గల విజయనగర్ కాలనీ చెందిన తన్నీరు వెంకయ్య తండ్రి కోటయ్య కు సంబందించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో గల 5వ బ్లాక్ లోని సర్వే నెం 94- ఎ రూలో చ.గ. 152.4 ఖాళీ స్థలంకు సంబందించినవి. డాక్యు మెంట్ నెంబర్ 706/1993. ఈ నెల 18తేది అనగా 18-06-2024న విజయనగర్ కాలనీ నుండి మార్టూరుకు ఆటోలో వస్తుండగా మార్టూరు సెంటర్ లో సంబంధిత డాక్యుమెంట్ బ్యాగ్ పోయినది దొరికిన వారు క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
తన్నీరు వెంకయ్య తండ్రి కోటయ్య
మార్టూరు (మం), విజయనగర్ కాలనీ,
బాపట్ల జిల్లా
సెల్ : 9949133187

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ఫ్యామిలి జడ్జి కమ్ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో, ఒంగోలు.

I.A.N.O.99/2023
O.S.NO.221/2016

వజ్జ విఘ్నేశ్వరరావు ...పిటిషనర్/వాది
వర్సెస్
M/S సాయి లక్ష్మీ టుబాకో కంపెనీ Rep. by its మేనేజింగ్ పార్టనర్ కంచర్ల వెంకటేశ్వర్లు మరియు 11 మంది ఇతరులు......రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
(R3) దివి చెంచమ్మ,
భర్త మాలకొండయ్య, హిందూ, వ్యాపారం, పార్టనర్,
M/S సాయి లక్ష్మీ టుబాకో కంపెనీ,
ఇంటినం. 8/348-2, సుందర నగర్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
(R10) కంచర్ల పద్మావతి,
భర్త లేటు కంచర్ల వెంకటేశ్వర్లు, హిందూ,
R/O దావగూడూరు పోస్ట్, జరుగుమల్లి మండలం,
ప్రకాశం జిల్లా

నోటీసు

పై నెంబరు పిటీషనులో 3వ మరియు 10 వ రెస్పాండెంట్స్‌కునోటీసునిమిత్తం తేదీ.10-07-2024 కి వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా కాని, అడ్వొకేటు ద్వారా కాని, పై కోర్టువారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడుననిఇందు మూలముగా తెలియజేయటమైనది.

// కోర్టువారి అనుమతితో //

ఒంగోలు,
తేది : 22-06-2024. **ఇట్లు**
పరుచూరి లక్ష్మీకుమారి
SK Manzoor Ahmed
పిటిషనర్ తరుపు న్యాయవాదులు,
ఒంగోలు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO : 15/2024

నల్లమోతు శేషమ్మ అండ్ అనదర్ ... వాదులు
వర్సెస్
వీరగంధం ప్రభావతి అండ్ అదర్స్ ... ప్రతివాదులు

To
D3)
వీరగంధం పృథ్వీరాజ్, S/o శ్రీనివాసరావు,
R/o శివాజీ నగర్, ఒకటో లైను,
మంగమూరు డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
D4)
మచ్చా సుబ్బరాయుడు, తండ్రి పేరయ్య,
R/o డోర్ నెంబర్ 7-11B,సమతా నగర్,
కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీకు నోటీసులు జారీ కానందున కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ఉత్తర్వు జారీ చేసీనారు, కనుక మీరు తేది : 05-07-2024 న ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలుసుకోవలసినది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 05-07-2024

ఇట్లు
Ch. నాగేంద్రము
S.విజయ కుమారి
P.పద్మావతి
వాదుల తరపు అడ్వకేట్స్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

సి.పి.సి ఆర్డర్ 21 రూల్ 64,66 ప్రకారం నోటీసు
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P.NO: 15 of 2022
O.S.NO : 20 of 2017

బిట్వీన్ :
శిఖాకొల్లి. రోశమ్మ ...D.H.R
Vs
శిఖాకొల్లి. నాగలక్ష్మి ... J.D.R
To,
శిఖాకొల్లి. నాగలక్ష్మి , W/o లేటు రంగనాయకులు,
Door No.11-25, రామకృష్ణాపురం,
చీరాల మండలం.

పై నెంబరు E.Pలో J D.R అయిన మీకు వేలం నోటీసు జారీ నిమిత్తం ది.27-6-2024 వ తేదికి వాయిదా అయ్యిఉన్నది. సదర విషయమై మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిముషాలుకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ఎల్.బి.,
అడ్వకేట్ కొత్తపేట,
చీరాల - 523157.
సెల్ : 9948320308

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.ఎ. 22/2024
ఇన్ ఇ.పి. 45/2019
ఇన్ ఓ.ఎస్. 172/2017

దండూరి వెంకట మల్లికార్జున ....క్లయిం పిటీషనర్స్
వర్సెస్
1) వెన్నా కాశిరెడ్డి మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్

ఆర్-2)
పడుచూరి రమేష్‌బాబు, తండ్రి: శ్రీమన్నారాయణ
నివాసం: డోర్ నెం: 3-287, గోకుల్‌వీధి,
మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు క్లయిం పిటీషన్ రెస్పాండెంట్స్ పైన, పై కోర్టులో దాఖలు చేయగా, కోర్టు వారు రెస్పాండెంట్స్‌కు నోటీసులు జారీ చేయగా 2వ రెస్పాండెంట్‌కు నోటీసులు ముట్టని కారణంగా పేపరు ప్రకటనకు ఆర్డర్ వేసినారు. కావున తేదీ: 19-07-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్ష మందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు /

ఇ.శారద,
అడ్వకేట్, మార్కాపురం

ప్రభుత్వ స్థలాల జోలికొస్తే వదిలిపెట్టం

- చెవిరెడ్డి లీజులు రద్దు చేయిస్తాం
- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ స్థలాల జోలికి వస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఒంగోలు ఆర్‌టిసి డిపోలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కేటాయించిన లీజులు రద్దు చేయిస్తామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో ఆసక్తకు చెందిన విలువైన భూమిని గత వైసిపి ప్రభుత్వంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చట్టానికి విరుద్ధంగా లీజు తీసుకున్న స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఆ సందర్భంగా రీజినల్ మేనేజర్ సుధాకర్‌తో మాట్లాడి లీజు ఒప్పందంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న పనులను తక్షణమే నిలిపివేయాలని అధికారులకు దామచర్ల ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రైమ్ డివిజన్‌లో ఉన్న స్థలాలను అధికారులను బెదిరించి లీజుకి తీసుకున్నారన్నారు. వైసిపి నాయకులు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కుమారుడు హర్షిత్ రెడ్డికి చెందిన సిఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రాష్ట్రంలోని 17 ప్రాంతాలలో స్థలాలను అధికారులను బెదిరించి లీజుకి తీసుకున్నారన్నారు. 2024 మార్చిలో స్థలాన్ని లీజుకి తీసుకొని రూ.2,50 లక్షలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారన్నారు. ఈ స్థలాన్ని మరొకరికి సబ్ లీజుకి ఇచ్చారని, వారు ఈ స్థలంలో పనులు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, నాయకులు చనపతి రాంబాబు, టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

అదుపు తప్పి బైకు బోల్తా..
భర్త మృతి, భార్యకు గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

బైకు అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో భర్త మృతిచెందగా, భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామ సమీపంలోని అమరావతి- కడప రాష్ట్రీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బేస్తవారిపేట బీసీ కాలనీకి చెందిన చిన్న కాశయ్య(30) అతని భార్య పీరమ్మ బ్రహ్మంగారి మఠం వెళ్లి దైవ దర్శనం చేసుకొని స్వగ్రామానికి వస్తున్నారు. ఘటన స్థలం వద్దకు వచ్చేసరికి బైకు అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో చిన్న కాశయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. పీరమ్మ తీవ్రంగా గాయపడింది. క్షతగాత్రురాలిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అధిష్టానం హామీపైనే ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. ఒంగోలు పార్లమెంటులో ఒక దశలో బీసీని నిలబెట్టాలనే ఆలోచన వచ్చినప్పుడు బాలాజీ పేరు చర్చకు వచ్చింది. తర్వాత మాగుంట పార్టీలో చేరడంతో పాటు ఆర్థిక కోణాల్లో ఆలోచించి బాలాజీకి సర్దిచెప్పారు. ఆయన కూడా సరేనన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు పాత్ర పోషించారు. బీసీ వర్గానికి చెందిన బాలాజీ అన్ని నియోజకవర్గాల్లో తన సామాజికవర్గం పార్టీ వైపు మళ్లడానికి అవకాశం ఉన్న మేరకు కృషి చేశారు. గతంలో వైసిపిలో జడ్పీ ఛైర్మన్‌గా కొంతకాలం పనిచేసిన ఆయన ఆ పార్టీ నేతల వైఖరి నచ్చక తెలుగుదేశంలో చేరారు. ఆయనను పార్టీ పార్లమెంటు అధ్యక్షుడిగా నియమించింది. ఆయనకు అనేక విషయాల పట్ల, సమస్యల పట్ల విద్యార్థి దశ నుంచే సమగ్ర అవగాహన ఉంది. అయితే ఆర్థిక పరిస్థితులు బలంగా లేనందున ఆయనకు అసెంబ్లీలో పోటీ చేసే అవకాశాలు తగ్గాయి. అధినేత చంద్రబాబు ఎన్నికలకు ముందు కీలక పదవి ఇస్తామని పార్టీ నేతలతో హామీ ఇచ్చారని సమాచారం. అయితే ఆయన ఎమ్మెల్సీ లేదా టిటిడి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లా నేతల నుంచి సహకారం కోరుతున్నారు. అధినేత నుంచి వచ్చిన హామీతో ఆయన ఇప్పుడు ఏదో ఒక కీలక పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. ఆయన్ను అధిష్టానం ఎలా గౌరవిస్తుందనేదీ చూడాలి. ఇక దామచర్ల సత్య.. కొండపిలో మూడుసార్లు ఎమ్మెల్యేగా డోలా వీరాంజనేయస్వామి గెలుపునకు కీలకంగా పనిచేశారు. అన్నీ తానై ఎన్నికలు నిర్వహించారు. హ్యాట్రిక్ విజయం సాధించడంలో దామచర్ల సత్య కీలకపాత్ర పోషించారు. ఆర్థికంగానూ భరించారు. ఎన్నికలకు ముందు ఉత్తరాంధ్రలోనూ పార్టీ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. అక్కడా పార్టీని బలోపేతం చేశారు. సత్యకు కూడా రాష్ట్రస్థాయిలో ప్రోటోకాల్ ఉండేలా నామినేటెడ్ పదవి ఇచ్చే యోచనలో అధిష్టానం ఉంది. యువగళం పాదయాత్ర, పార్టీ మహానాడు వంటి కార్యక్రమాల్లోనూ ఆయన తనదైన పాత్ర పోషించారు. కొండపిలో స్వామి గెలుపు కోసం ఆయన్ను పక్క నియోజకవర్గాలకు కూడా వెళ్లకుండా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సత్య కూడా అధినేత చెప్పినట్టు విని ముందుకు సాగారు. ఇప్పుడు సత్యకు ఏ పదవి ఇస్తారన్నదీ చూడాలి. ఎన్నికల్లో ఓడిన ఇద్దరూ ఎటూ నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జిలుగా ఉంటారనే చర్చ కూడా ఉంది. అక్కడ అంతా వారికే పెత్తనం ఉంటుంది. ఇప్పుడు ఏ పదవులూ లేని నేతలే ఆశగా ఉన్నారు. పార్టీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, దామచర్ల సత్యలకు తప్పకుండా పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందనే చర్చ ముందుకు వచ్చింది. ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులపైనే చర్చ సాగుతోంది. వీటిపై అధినేత చంద్రబాబు దృష్టి సారించడానికి కొంత సమయం పట్టే అవకాశాలున్నాయి. పాలన గాడిలో పడేవరకూ ఇతర అంశాలపై దృష్టి పెట్టే పరిస్థితి కూడా కనిపించడం లేదు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా జోక్యం చేసుకుంటే మాత్రం పదవులు ఆశించే నేతల ఆకాంక్షలు వీలైనంత త్వరగా తీరే అవకాశాలున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి- కనిగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్రను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి వారి చాంబర్లలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రాంత అభివృద్ధిపై వారితో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చర్చించారు. ప్రకాశం జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన కనిగిరిపై ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి- పామూరు

ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ షకీలా పాషా తెలిపారు. మండల పరిధిలోని పడమట కట్టకింద పల్లె గ్రామంలో సర్వేనెంబర్ 446, 47లో సుమారు 18 ఎకరాల భూమిని కొంతమంది రైతులు ఆక్రమించారు. ఆక్రమణలను తహశీల్దార్ ఆదేశాల మేరకు విఆర్‌ఓ కాజా రవి సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అసైన్డ్ భూమి, పశువుల పోరంబోకు, వాగులు, వంక పోరంబోకు భూములను ఆక్రమిస్తే ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుదని తెలిపారు. చట్టానికి అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని ఆయన హెచ్చరించారు.

26న ప్రవేశపరీక్ష

కొండపి : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఆరవ, ఏడో తరగతిలో సీట్లు అందుబాటులో ఉన్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.అరుణ తెలిపారు. ఆసక్తి విద్యార్థులు ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 26న 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

పొగాకు బేళ్ల అమ్మకం

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి అయ్యవురాజు పాలెం, నరసరాజుపాలెం, పెద కండ్లగుంట గ్రామాల రైతులు 1,136 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,097 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల 39 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.340, అత్యల్ప ధర రూ. 205, సరాసరి ధర రూ. 305.50 పైసలు పలికింది.

టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి కె. ఉప్పలపాడు గ్రామ రైతులు 1,020 పొగాకు బేళ్ళను అమ్మకానికి తెచ్చారు. 943 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 77 బేళ్ళను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర ధర రూ. 341, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ. 298-15 పైసలు పలికింది.

వేమూరు, రేపల్లె నియోజకవర్గాల విద్యారంగ ప్రత్యేకం


నాసా సైంటిస్టుతో మాట్లాడుతున్న ఐలవరం విద్యార్థులు

నాసా సైంటిస్టులతో ఐలవరం విద్యార్థుల ఆన్‌లైన్ సంభాషణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నాసా ప్రోగ్రాం సైంటిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న హెన్నీ ట్రూప్ సోమవారం ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ ఈపాటికే గత కొన్నేళ్లుగా పాఠశాల విద్యార్థులను వివిధ దేశాల్లోని ఆంగ్ల ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆన్‌లైన్‌లో మాట్లాడిస్తూ ఆంగ్లభాషా పరిజ్ఞానం, విద్యా విధానం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా నాసా సైంటిస్ట్ హెన్నీ ట్రూప్ స్కైప్ వీడియో కాల్ ద్వారా విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు. అలాగే విద్యార్థులు అడిగిన చాలెంజింగ్ ప్రశ్నలకు ఆయన సవివరంగా సమాధానం ఇచ్చారు. వాటిలో మార్స్ గ్రహంపై నాసా ప్రయోగించ బోతున్న మానవ సహిత స్పేస్ మిషన్‌ను ఏలియన్స్ మొనగాడా ఎక్సో ప్లానెట్స్ పై ఉన్న సందేహాలు, స్పేస్ టెక్నాలజీలో ఉన్న విద్య, ఉద్యోగ అవకాశాలపై ఆయన విద్యార్థులకు వివరించారు. పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమ అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం పాఠశాల విద్యార్థులు విదేశీ సైంటిస్టులు, ఆంగ్ల ఉపాధ్యాయులతో సంభాషించటం వల్ల వారిలో ఆంగ్లభాష పట్ల మక్కువ పెరగడమే కాక ఆంగ్లంపై భయం తొలగుతుందన్నారు. శాస్త్రవేత్తలతో నెలరోజుల క్రితమే అపాయింట్మెంట్ తీసుకున్నట్లు తెలిపారు. సహజంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి అవకాశం లభించటం అరుదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.


అర్జీలు తీసుకుంటున్న ఆర్‌డిఒ హేలాషారోన్

అర్జీలు తక్షణం పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజాఫిర్యాదుల వేదికలో వచ్చే అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని రెవిన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో 5 అర్జీలు అందాయని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే గొప్ప వేదిక గ్రీవెన్స్ అన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు వెంటనే పంపిస్తున్నట్లు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. డివిజన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

30న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - రేపల్లె

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 30న ఉదయం 11 గంటల 30 నిమిషాలకు జరుగుతుందని ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సమావేశానికి ఎంపిపి పెనుమాల సుశీల అధ్యక్షత వహిస్తారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో పూర్తి రికార్డులతో హాజరు కావాలని సూచించారు. కావున మండల పరిషత్ సభ్యులు, సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

శ్రీ చైతన్య విద్యా విహార్ విజయభేరి

ప్రజాశక్తి - కొల్లూరు


శ్రీచైతన్య పాఠశాల భవనం

క్రమశిక్షణ విలువలతో కూడిన విద్య అందించి ఉన్నత లక్ష్య సాధనే శ్రీ చైతన్య విద్యా విహార్ ఉద్దేశమని కరస్పాండెంట్ పి వెంకటేశ్వరరావు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మాణాత్మక బోధనతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. పట్టణంలో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, ఎటువంటి శబ్ద కాలుష్యం లేని ప్రశాంత వాతావరణంలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు ఎస్ ప్రహర్ష 577, ఎం రిషిక 575, ఎం లిఖిత 574 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. 500పైబడి 31మంది మార్కులు సాధించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రత్యేక సైన్స్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లీష్‌పై ప్రత్యేక శ్రద్ధ, డిజిటల్ తరగతుల నిర్వహణ, అంకిత భావంతో కూడిన అనుభవజ్ఞులైన తమ ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విద్యా విధానాలు విద్యార్థుల ఉన్నత విద్యకు దోహద పడుతున్నాయని అన్నారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్నామని వెల్లడించారు. ఉన్నత విలువలు తెలియజేసే విధంగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చే విధంగా భవిష్యత్తును తీర్చిదిద్దటమే తమ ఉద్దేశమని చెప్పారు. 30ఏళ్ల నుండి విద్యా వ్యవస్థలో విశేష అనుభవం కలిగిన సమస్త శ్రీ చైతన్య విద్యా విహారని అన్నారు

పేదలకు చేరువగా కెఎస్‌కె విద్యాసంస్థ

ప్రజాశక్తి - భట్టిప్రోలు


విద్యాసంస్థల చైర్మన్ డేవిడ్ యశ్వంత్

గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన చేస్తున్న ఏకైక విద్యా సంస్థ కెఎస్‌కె విద్యా సంస్థ. భట్టిప్రోలుతోపాటు గుంటూరు, తెనాలి, ఒంగోలు, బాపట్లలో కూడా కెఎస్‌కె విద్యా సంస్థ విస్తరించి ఉంది. ప్రస్తుత కార్పొరేట్ విద్యా విధానంతో పేద, బడుగు, బలహీన వర్గాలకు అత్యంత చేరువగా ఉన్న సంస్థ కెఎస్‌కె ఉన్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కె సురేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కెఎస్‌కె బాలికల జూనియర్, డిగ్రీ, డైట్, బీడీ కళాశాలలు విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. తమ విద్యా సంస్థల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు అనేక ప్రాంతాల్లో వివిధ రంగాల్లో స్థిరపడినట్లు తెలిపారు. హాస్టల్ వసతి ఉండటంతో పేదలకు సౌకర్యంగా ఉన్నట్లు చెప్పారు. కార్పొరేట్ సంస్థల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న నేటి పరిస్థితుల్లో కెఎస్‌కె విద్యా సంస్థల్లో హాస్టల్ సౌకర్యం ఉండటం వల్ల గ్రామీణ పేదలకు చదువు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. డాక్టర్ కె డేవిడ్ యశ్వంత్ చైర్మన్‌గా ఉంటూ విద్యా సంస్థలను అత్యుత్తమ విద్యా బోధనలతో నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంస్థలను ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కె హెని క్రిస్టినా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు, వార్డెన్ల పర్యవేక్షణలో బాలికలకు పూర్తి సంరక్షణ కల్పిస్తున్నట్లు చైర్మన్ డేవిడ్ యశ్వంత్ పేర్కొన్నారు.

మూడు దశాబ్దాల విద్యాసంస్థ 'మాత'

ప్రజాశక్తి - భట్టిప్రోలు


కరస్పాండెంట్ రవితేజ

భట్టిప్రోలు పరిసర ప్రాంత విద్యార్థులకు గత మూడు దశాబ్దాలుగా విద్యనందిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న ఏకైక విద్యాసంస్థ మాత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్. ఈ విద్యాసంస్థ తొలుత ఎల్‌కెజి నుండి కాన్వెంట్‌గా ప్రారంభమై అభివృద్ధి చెందుతూ నేడు ఉన్నత పాఠశాలగా రూపుదిద్దుకొంది. గత ఏడాది నుండి వరుసగా రెండు సార్లు 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసి అధిక మార్కులతో ఉత్తమ విద్యా సంస్థగా నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ కె రవితేజ తెలిపారు. 2023- 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మూడు దశాబ్దాలుగా తమ పాఠశాల్లో చదువుకున్న అనేకమంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడినట్లు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలగా మాత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ల ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు విశాలమైన తరగతి గదులతో దూర ప్రాంత గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల విద్యార్థిని ఎల్ శృతి, వి లక్ష్మీ దీపిక, కె దేవహర్షిణి పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించినట్లు రవితేజ తెలిపారు.

నూరు శాతం ఫలితాలతో 'సీక్రెట్ హార్ట్' పాఠశాల

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలోని సీక్రెట్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూరు శాతం ఫలితాలతో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తుంది. కూచిపూడి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ పాఠశాల పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వై సరిత 578 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో, జి పూర్ణిమ 570, కె తైమాశిని 565, కె శ్యాంప్రసాద్ 562 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అడ్మిషన్లు జరుగుతున్నందున పాఠశాల పని వేళల్లో సంప్రదించాలని కోరారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన

మోంట్ ఫోర్ట్ హైస్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్, బ్రదర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి - రేపల్లె


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రణాళికా బద్ధంగా ఒత్తిడిలేని విద్యా విధానాన్ని అవలంబిస్తూ విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మోంట్ ఫోర్ట్ హై స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని మోంట్ ఫోర్ట్ హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించినట్లు తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో వి శ్రీసంధ్య 586, డి గోపిక శ్రీవల్లిక 584, ఎం అనన్యశ్రీ 581, డి యువదాత్రి 578, జి దుర్గా మల్లేశ్వరరావు 575 మార్కులు సాధించారని తెలిపారు. 49 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాల నుండి 72 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 100 శాతం ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. 72 మంది విద్యార్థుల్లో 71మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. పట్టణంలోని మోంట్ ఫోర్ట్ హైస్కూల్ విద్యా రంగంలో విశేష సేవలందిస్తోందని తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆత్మబంధువుగా సహాయ పడుతుందని తెలిపారు. తమ విద్యార్థులు మార్కులు సాధించడంలో కష్టంతో బాటు ఇష్టాన్ని క్రమేపీ పెంచుకుంటున్నారని అన్నారు. తద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని అన్నారు. వచ్చిన ప్రతి విజయాన్ని నిలబెట్టుకోవడానికి తాము, తమ ఉపాధ్యాయ బృందం కృషి బాగుందని అన్నారు. హైస్కూల్ చదువులు పూర్తి చేసిన ప్రతి విద్యార్థి తమ కాళ్ల మీద తాము నిలబడేలా విద్యా విధానం ఉండాలని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ సూచిస్తోందని అన్నారు. అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరం నుంచి కోడింగ్ నైపుణ్యం అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషల్లో మాదిరిగానే నిజ జీవితంలో కోడింగ్ లాంగ్వేజ్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని అన్నారు. అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. పదో తరగతి ఫలితాల్లో మూడు దశాబ్దాలుగా నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. కుల, మతాలు, పేద, ధనిక తేడా లేకుండా చిన్నారులందరికీ అక్కున చేర్చుకొన్న మోంట్ ఫోర్ట్ హైస్కూల్ తల్లిదండ్రుల హృదయాల్లో తమకంటూ ఒక స్థానాన్ని పదిలం చేసుకుందనడంలో అతిశయోక్తి లేదు. ఎప్పటికప్పుడు సిలబస్ బోధిస్తూ విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విద్య అందిస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధతో బోధిస్తూ వారిలో నైపుణ్యత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులు, అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. తమయందు నమ్మకం వుంచి, సహాయ సహకారాలు అదిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా సుగంధాలు పూయిస్తున్న 'సిద్ధార్థ'

ప్రజాశక్తి - భట్టిప్రోలు


కరస్పాండెంట్ నాగేశ్వరరావు

గత 17ఏళ్లుగా మండలంలోని అద్దేపల్లిలో సిద్ధార్థ విద్యా సంస్థ విద్యా సుగంధాలు పూయిస్తుంది. క్రమశిక్షణ, అంకిత భావం, దృఢ సంకల్పంతో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రారంభించబడి దినదనాభివృద్ధి చెందుతూ నేడు ఉత్తమ ఫలితాల దిశగా పయనిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కృషి పట్టుదలతో పాఠశాల అన్ని రకాల సౌకర్యాలతో విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే 9 విడతలు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్య బోధనతో నూరు శతం ఫలితాలు సాధించడమే కాక జేఈఈ మెయిన్స్, ఐఐటి కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఐఐటి ఫౌండేషన్ అకాడమీగా పేరుగాంచిన సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఈ ఏడాది ఎస్ఎస్‌సి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయ ఢంక మోగించారు. విశాలమైన తరగతి గదులు, సాంకేతిక డిజిటల్ తరగతి గదుల్లో విద్యాబోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థిని జి అక్షర లక్ష్మి 578 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలవగా కె సంజన, సయ్యద్ గౌస్ రెహమాన్ 577 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 2024 – 25 విద్యా సంవత్సరానికి 6, 7, 9 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ పి విశ్వరాణి తెలిపారు. ఆసక్తి కల బాలికలు పాఠశాలను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకోవటానికి ఈనెల 26 సాయంత్రం ఐదు గంటల వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 25 జూన్ 2024

అధికారుల చర్యలను వ్యతిరేకిస్తూ...

వీధి వ్యాపారుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కనిగిరి

వీధి వ్యాపారుల ఉపాధిని దెబ్బతీసే చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో వ్యాపారులు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్, ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఆర్‌డిఒ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు పిసి.కేశవరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నుంచి కనిగిరి పట్టణంలో వీధి వ్యాపారులు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. 10 రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ ఫుట్ పాత్‌లపై ఉన్న బంకులను తొలగించాలని సూచించినట్లు తెలిపారు. పన్ను చెల్లించడంతోపాటు, విద్యుత్ కనెక్షన్లు కలిగి ఉండగా బంకులు తొలగించడం సరికాదన్నారు. దర్శి తరహాలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో మున్సిపల్ అధికారులు బంకుల తొలగింపుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ అభివద్ధిలో భాగంగా బంకులను తొలగిస్తున్నట్లు తెలిపారు. బంకుల నిర్వాహకులు శాశ్వతంగా ప్రత్యామ్నాయంగా లబ్ధి పొందేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వల్ల చిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం నాయకులు షేక్ చాంద్ బాషా, బాజీ, షేక్ పేర్ల గౌస్మదిన్, రామయ్య, సుబ్రమణ్యం, బాలాజీ, పి.వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు షేక్ బషీరా, ప్రసన్న, రమణమ్మ, నరేంద్ర, కేశవులు, ఏడుకొండలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వీధి వ్యాపారులు


ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ వరం

టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

దర్శిలో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు వరమని టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శిలోని శివరాజ్ నగర్‌లో నిర్మాణంలోనున్న డ్రైవింగ్ స్కూల్‌ను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే దర్శికి అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఈ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం పూర్తయితే ప్రతి ఏడాది 1000 మంది శిక్షణ పొందవచ్చునని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రూ.18.5 కోట్ల నిధులు మంజూరు కోసం తొలి సంతకం చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత సాగర్, నగర పంచాయతీ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శేఖర్‌బాబు, ఎఒ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.


డ్రైవింగ్ స్కూల్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


మంత్రి లోకేష్‌తో దామచర్ల సత్య

మంత్రి లోకేష్ ను కలిసిన సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టిజి శాఖల మంత్రిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ను ఆయన చాంబర్‌లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండపి నియోజక వర్గంలోని రాజకీయ పరిస్థితుల గురించి వారు చర్చించుకున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం బొద్దికూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి గంజి శివరామకష్ణ కుమార్ జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ఆ ఇన్‌ఛార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. ఈనెల 25న పూణేలో నిర్వహిస్తున్న జాయతీ స్థాయి పోటీల్లో శివరామకృష్ణ కుమార్ పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శివరామకష్ణ కుమార్‌ను పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని పెట్లూరు రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఒ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర లాంటి విత్తనాలు సాగు చేయడం వద్ద భూమి గుల్లబారి సారవంతంగా మారుతుందన్నారు. పచిరొట్ట ఎరువులు సాగు చేసిన తర్వాత 30 నుంచి 40 రోజుల తర్వాత పూత సమయంలో భూమిలో కలియదున్నాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ పద్మ, రైతులు పాల్గొన్నారు.

70 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం చోడవరం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి కల్యాణ మండపంలో కీర్తిశేషులు, మాజీ వైస్ ఎంపిపి రావిపాటి మధుసూదనరావు జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఉచిత మెగా గుండె వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ హెల్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు 70 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో10 మందిని విజయవాడ ఆసుపత్రికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆయాసం, గుండెలో నొప్పి, గుండె దడ, మంట, బరువుగా ఉండటం, బిపి, షుగర్ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బిపి ,షుగర్ పరీక్షలు తరచూ చేయించుకోవాలన్నారు. ఆహారంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు డాక్టర్ జ్వాలసాయి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ సర్పంచి స్వర్ణ నవీన్‌కుమార్, మాజీ సర్పంచి గుంటుపల్లి హరిప్రసాదు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోగినేని వెంటరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాలి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత, సమయపాలన ముఖ్యమని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) 'మీకోసం' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, డివిజన్ కార్యాలయాలతోపాటు జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో అధికారులు సోమవారం నిర్వహించారు. ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, మాధురి పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 214 అర్జీలు వచ్చాయి. అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల ఉన్నతాధికారులు తమ లాగిన్‌లోకి వచ్చిన అర్జీలను రెగ్యులర్‌గా పరిశీలిస్తూ, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పిటిషన్ల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని ఆయన ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆర్థికపరమైన, న్యాయపరమైన అంశాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలియజేశారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులందరూ చర్యలు చేపట్టాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

అధికారులకు ప్రశంసా పత్రాలు పంపిణీ

ఎన్నికల విధుల నిర్వహణలో ఉత్తమ పనితీరు చూపిన అధికారులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో వివిధ శాఖల అధికారులు, వివిధ సెక్షన్ ఉద్యోగులు ఉన్నారు. మీకోసం కార్యక్రమంలో సిపిఒ డి.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ టి. వసుంధర, ఐసిడిఎస్ పీడీ మాధురి, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అర్జునరావు, మెప్మా పీడీ టి.రవికుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ బాబు, డిఎస్ఒ, డిపిఒ ఉషారాణి, జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం లక్కవరం గ్రామంలో పార్వతీ పరమేశ్వరుల వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత సాగర్ పాల్గొని స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఒబుల్‌రెడ్డి, ఎంపిపి తానికొండ శ్రీనివాసరావు, శాగం కొండారెడ్డి, రమేష్, హనుమారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ మండలం పాతసింగరాయకొండ శ్రీవరహలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి హుండీ ఆదాయం రూ.4,16,347 వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, కార్య నిర్వాహణాధికారి పి.కృష్ణవేణి తెలిపారు.

ఇంటి నిర్మాణం నిలుపుదల

ప్రజాశక్తి- పొన్నలూరు

మండల పరిధిలోని కె.అగ్రహారం గ్రామంలో సర్వే నంబరు 402లో పద్మనాగం నాగేశ్వరరావు అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఆ సర్వే నంబరు ఎండోమెంట్‌లో కలిసి ఉందని గ్రామస్తులు కొందరు తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన తహశీల్దారు విఆర్‌ఒను ఆ గ్రామానికి పంపి ఇంటి నిర్మాణ పనులు నిలుపుదల చేయించారు. రెవెన్యూ అధికారులు, ఎండోమెంట్ అధికారులు రికార్డులు పరిశీలించే వరకూ పనులు చేపట్టవద్దని విఆర్ఒ నాగేశ్వరరావుకు సూచించారు

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-సిఎస్‌పురం

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరాలని ఎంఇఒ జె.ప్రసాదరావు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పలపాడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆర్థిక సహకారంతో నోటు పుస్తకాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ ఖాజా రహంతుల్లా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ ఏడాది పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన ప్రతి విద్యార్థికి రూ.10 వేల ప్రోత్సాహ బహుమని అందజేస్తామని ప్రకటించారు. గ్రామ సర్పంచి వై.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ క్రమ శిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జి. ధనలక్ష్మి, గ్రామ పెద్దలు ఇసుకపల్లె తిరుపతయ్య, చెరుకుపల్లి రాధరెడ్డి, రహీమ్, ఉపాధ్యాయులు కమ్మనేతి వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్‌రసూల్, ఆంథోనీ, డి.పున్నమ్మ, జెవిఎస్ .ఆనంద్‌బాబు, ఎం.రామయ్య, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

అటవీ ప్రాంత సమీపంలోని గ్రామమైన మైలుచర్లలో పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌ను సోమవారం ఒంగోలులో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలు చదువుకోవాలంటే పది కిలో మీటర్లు దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. మారుమూల ప్రాంతంలోని అంబవరం జిల్లా పరిషత్‌హై స్కూల్‌లో 200 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం అక్కడ ఇద్దరు మాత్రమే సబ్జెక్టు టీచర్లు ఉన్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించిన అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలని ఆయన కోరారు.

పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-టంగుటూరు

6 నుంచి 15 సంవత్సరాలోపు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చాలని టంగుటూరు-2 ఎంఇఒ తన్నీరు బాలాజీ తెలిపారు. మండల పరిధిలోని వెలగపూడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎంఇఒ-1 చెంచుపున్నయ్య అధ్యక్షతన చిన్నారుల తల్లిదండ్రులతో సోమవారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 తన్నీరు బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సరోజా సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, కోటపాటి వెంకటేశ్వర్లు విద్యార్థులకు నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్తాన్, వెల్ఫేర్ సహాయకులు షమీమా, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని చెన్నాపునాయనిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్‌బాషా తెలిపారు. అటవీ ప్రాంతంలోని మైలుచర్ల గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాప్రవేశ్ 2024 కార్యక్రమంలో భాగంగా విద్య యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులకు వివరించారు. చెన్నాపునాయునిపల్లి గ్రామ పెద్దల సహకారంతో మైలుచర్ల నుంచి చెన్నాపునాయునిపల్లి పాఠశాలకు విద్యార్థులు వచ్చేపోయేందుకు ఉచితంగా ఆటో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆటో ఏర్పాటు చేసిన దాతలకు పాఠశాల తరుపున కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, దుర్గాప్రసాద్, మాధవి, మల్లీశ్వరి పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న దాత

ఎమ్మెల్యే స్వామికి స్వాగతం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని వెన్నూరు గ్రామంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి ఆధ్వర్యంలో అంకమ్మతల్లి జాతర సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఆలయ పూజారులు కుంభాభిషేకంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో మిగిలి పోయిన పనులను వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

డాన్ డు డస్క్ కార్యక్రమంలో భాగంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు శాఖాగ్రంథాయానికి వాటర్ కూలర్‌ను సోమవారం బహూకరించారు. . దాతలు అమరా చెంచురామయ్య , ఆయన ధర్మపత్ని రుక్మిణమ్మ తరుపున శనగ పల్లి శ్రీనివాసరావు గ్రంథపాలకుడు ప్రసాదుకు వాటర్ కూలర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయానికి దాతలు వాటర్ కూలర్ అందజేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొంజేటి వెంకట సురేష్ బాబు, వాసవీక్లబ్ నాయకులు మిరియాల చంద్రశేఖర్ గుప్తా, రాఘవేంద్రరావు, పులకఖం రాజేష్ , సామాజిక సేవాకార్యకర్త తెలగతోటి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

పేస్ కళాశాలకు ఎన్‌పిటిఇఎన్ఎం గుర్తింపు

ప్రజాశక్తి- టంగుటూరు

పేస్ ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్‌పిటిఇఎన్ఎం ర్యాంకును ఐఐటి మద్రాస్ బహూకరించింది. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో గోల్డు ఎలైట్ సర్టిఫికెట్లు సాధించారు. కళాశాల నుంచి 1200 విద్యార్థులు సర్టిఫికేషన్ పరీక్షకు హాజరయ్యారు. అందులో 802 మంది ఉత్తీర్ణులయ్యారు. 74 మంది ఉత్తమ ర్యాంకులు (గోల్డ్‌ఎలైట్) సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. సభలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు బంగారు పతకాలు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పేస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జివికె. మూర్తి, ఎన్‌పిటిఇఎన్ లోకల్ చార్టర్ కోఆర్డినేటర్ డాక్టర్ చైతన్య, కళాశాల కోఆర్డినేటర్ షేక్ హీనా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

బిటిఎ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వెలిగండ్ల

విద్యా రంగం అభివృద్ధికి ఆటంకంగా మారిన 117 జీవోను రద్దు చేయాలని బిటిఎ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు కోరారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో బిటిఎ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 117 జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిటిఎ జిల్లా నాయకుడు పాపబత్తిననాగేశ్వరరావు మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం పనిచేసే సంఘం బిటిఎ అని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరతం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిటిఎ జోనల్ కార్యదర్శి గొరిగే రంగారావు, రాష్ట్ర నాయకులు సిహెచ్. చిన్న వెంగయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గొరిగే లక్ష్మి నారాయణ , కె. రమణ, మల్లెబోయిన రామకృష్ణ, ఏబేలు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రజలు బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవల గురించి తెలుసుకొని ఉపయోగించుకోవాలని నాబార్డ్ జిల్లా డిడిఎం జె.రవికుమార్ తెలిపారు. మద్దిపాడు సచివాలయం వద్ద డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌పరేషన్ అధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు, మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డిడిఎం రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేరాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని అన్నారు. బ్యాంకు సేవల గురించి తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు నుంచి రుణాలు పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలని, బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, పంచాయతీ సెక్రెటరీ ఆదిలక్ష్మి, రిసోర్స్ పర్సన్లు రవితేజ, ట్రైనర్స్ ఎ.చిన్న రాజా, ఎస్.అమత రాజు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

డాక్టర్ వంశీకృష్ణ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వైద్య రంగంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ సేవలు ప్రశంసనీయమని ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు తెలిపారు. డాక్టర్ వంశీకృష్ణ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖుల సమక్షంలో. కేక్ కోసి పంపిణీ చేశారు. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ నిరుపేదలకు, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎందరికో మార్గదర్శకంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణను ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు హాస్పిటల్ ద్వారా ఉచిత హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్డులు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికి ఉచిత ఓపితో పాటు రాయితీపై వ్యాధి నిర్ధారణ పరీక్షలు రక్త పరీక్షలలో రాయితీ ఉంటుందన్నారు. ఈ హెల్త్ కార్డులను హాస్పిటల్ లో ఎన్నిసార్లైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య స్వర భారతి అధ్యక్షులు నూకతోటి శరత్‌బాబు, దోస్తీ ఫౌండేషన్ చైర్మెన్ షేక్ మహబూబ్, సూర్యశ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ బాషా, గొల్లపూడి రవి, నత్తల శ్రీనివాసరావు, దొంత శ్రీనివాసరావు, చిక్కాల కిరణ్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్‌బాషా

సాంబశివరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తన దాతృత్వం ద్వారా ఎంతోమంది వికలాంగుల జీవితాలలో వెలుగులు నింపిన వంకాయలపాటి సాంబశివరావు, కవితల జీవితం ధన్యమని పలువురు కొనియాడారు. ప్రవాస భారతీయుడు వంకాయలపాటి సాంబశివరావు, కవితలు ఇండియాకు వచ్చిన సందర్భంగా ఒంగోలు సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్ భాష షహనాజ్ దంపతులు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌బాబు అధ్యక్షత వహించి సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మండవ మురళీకష్ణ, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షహనాజ్, సర్దార్‌భాషా, తన్నీరు సురేష్, మారెళ్ళ రాజేశ్వరి, మండవ లావణ్య పాల్గొన్నారు.

'దుకాణాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'

ప్రజాశక్తి-చీరాల

ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పట్టణంలోనే దుకాణదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఒకటో పట్టణ సిఐ శేషగిరిరావు అన్నారు. సోమవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న దుకాణాల వద్ద ట్రాఫిక్‌ను ఆయన పరిశీలించి దుకాణదారులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. దుకాణదారులకు పలు హెచ్చరికలు జారీ చేశారు. దుకాణదారులు ఆక్రమణలకు పాల్పడకుండా వ్యాపారాలు నిర్వహించాలన్నారు. సిఐ వెంట ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై సుబ్బారావు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సముద్రంలో సుడుల వల్లే ప్రమాదాలు

- బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు యాత్రికుల అనుమతి తాత్కాలికంగా నిషేధం
- ఎస్పీ వకుల్‌జిందాల్ వెల్లడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సముద్రంలో సుడులు ఏర్పడటం వల్ల వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, యాత్రికుల శ్రేయస్సును దష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా బాపట్ల జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలకు యాత్రికులను అనుమతి నిషేధించడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కాలంలో బాపట్ల జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలలో సముద్రంలో సుడిగుండాలు ఏర్పడి గుంటలు ఉండటంతో యాత్రికులు తరచు ప్రమాదాలకు గురై మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. ఇటీవల సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్‌లలో వరుస ప్రమాదాలు చోటు చేసుకోవడంతో యాత్రికులు మృతి చెందారని తెలిపారు. ఈ వరుస ఘటనలను దృష్టిలో ఉంచుకొని యాత్రికల శ్రేయస్సును దృష్ట్యా



సముద్ర స్నానాలకు అనుమతి లేదని పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

సోమవారం నుంచి కొంత కాలం పాటు తాత్కాలికంగా బాపట్ల జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలకు యాత్రికులకు అనుమతి నిషేధించడం జరిగిందన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో సుడుల ఉధృతి తగ్గిన తర్వాత తదుపరి ఆదేశాలను జారీ చేయడం జరుగుతుందని, అప్పటి వరకు యాత్రికులు బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు రావద్దని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో కోరారు.

పంచాయతీ నిధులు గోల్‌మాల్‌పై విచారణ

- విచారణకు గైర్హాజరైన పంచాయతీ కార్యదర్శి
- 'ప్రజాశక్తి' కథనానికి స్పందించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు పంచాయతీ నిధులు గోల్‌మాల్‌పై 'ప్రజాశక్తి'లో ఈ నెల 19న ప్రచురితమైన కథనానికి మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా స్పందించారు. తర్లుపాడు పంచాయతీలో రూ.25 లక్షల రూపాయలు 8 నెలల్లో డ్రా చేయడం.. ఈ నిధులలో అవకతవకలు జరిగినట్లు సమాచారం రావడంతో స్పందించిన సబ్ కలెక్టర్ తర్లుపాడు పంచాయతీ నిధుల అవకతవకలపై పూర్తి విచారణ చేసి నివేదిక అందించాలని మార్కాపురం డిఎల్‌పిఒ జి.నాగేశ్వరరావును ఆదేశించారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్‌పిఒ నాగేశ్వరరావు తర్లుపాడు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో విచారానికి వస్తున్నారని ముందుగా తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి ఆరోగ్యం సరిగా లేదంటూ సెలవు పెట్టాడు. పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో



విచారణకు వచ్చిన డిఎల్‌పిఒ నాగేశ్వరరావు

విచారణ చేయకుండా డిఎల్‌పిఒ వెనుతిరిగాడు. మరలలా మంగళవారం విచారణ చేస్తానని, పంచాయతీ కార్యదర్శి తప్పకుండా ఉండాలని ఎంపీడీవో బి.చంద్రశేఖర్‌కు ఆదేశాలిచ్చారు. అనంతరం పూర్తికాకుండానే ప్రారంభించిన సచివాలయ భవనాన్ని కూడా పరిశీలించారు. పూర్తికాకుండా సచివాలయ భవనాన్ని ఎలా ప్రారంభించారంటూ సిబ్బందిని ప్రశ్నించారు. డిఎల్‌పిఒ వెంట ఎంపీడీవో బి.చంద్రశేఖర్, ఈఓపిఆర్డి బాలకృష్ణ ఉన్నారు.

ప్రారంభ దశలో నోటి కేన్సర్‌ను గుర్తించాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రారంభ దశలోనే నోటి క్యాన్సర్‌ను గుర్తించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలరావు తెలిపారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సెమినార్ హాలులో మూడో విడత శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. డాక్టర్ ఏడుకొండలరావు మాట్లాడుతూ సర్వజన ఆసుపత్రిలో ప్రాథమిక, పట్టణ ఆరోగ్య వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలకు కాన్సర్ నివారణకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. క్యాన్సర్లను గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. జిల్లా యన్‌సిడి నోడల్ అధికారిణి డాక్టర్ భగీరథి మాట్లాడుతూ నోటి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించకపోతే శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించి ప్రాణాంతకమవుతుందన్నారు. వివాహమైన మహిళలు ఏటా పాపి

మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలరావు



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, వైద్యాధికారులు

స్మియర్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రివెంటివ్ ఆంకాలజి నోడల్ అధికారి డాక్టర్ తిరుమలరావు మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ హ్యూమన్ పాపిల్లోమా (హెచ్‌పివి) వైరస్ కారణంగా వస్తుందన్నారు. వైరస్ సోకిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత క్యాన్సర్‌గా మారుతుందన్నారు. 9 నుంచి 14 ఏళ్ల వయస్సులో హెచ్‌పివి వ్యాక్సిన్ ఇస్తే ఈ క్యాన్సర్‌ను నివారించవచ్చని, 30 ఏళ్లు దాటిన మహిళలు లక్షణాలు లేకపోయినా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, గర్భకోశ వ్యాధుల నిపుణురాలు ప్రియాంక, ఉప జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ మాధవీలత, డెంటల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా ఎస్ఎస్‌వి.రమణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎస్ఎస్‌వి.రమణను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ రమణ గుంటూరు మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగోన్నతిపై త్వరలో ఈయన ఒంగోలు జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.



డాక్టర్ ఎస్ఎస్‌వి.రమణ



నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ఒకటో మాస్టర్ పాయింట్ వద్ద గేట్ మీటింగ్ జరిగింది. తర్వాత కార్మికులు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలో పనిచేస్తున్న కార్మికులకు, ఆప్కాస్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మెడికల్ అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోవిడ్ కార్మికులకు గత మూడు నెలల నుండి వేతనాలు బకాయిలు ఉన్నాయని, అదనపు కార్మికులకు ఎనిమిది నెల నుండి వేతనాలు ఇవ్వడం లేదని చెప్పారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కంప్యూటర్ ఆపరేటర్లకు సెమి స్కిల్డ్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, స్కూలులో స్వీపర్స్‌కు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు గత ఏళ్ల తరబడి పిఎఫ్ రికార్డు సక్రమంగా చేయడం లేవన్నారు. ఈ.ఎస్.ఐ కార్డులు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్మికులకు పనిచేసేందుకు చీపుర్లు, పనిముట్లు, పుష్ కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో కార్మికులకు పనిభద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, కార్మికుల యూనియన్ నగర కార్యదర్శి యు రత్నకుమారి, టి.విజయ, సిహెచ్ అక్కేశ్వరరావు, ఎం.బాబు, సిహెచ్ సింహాద్రి, శ్రీదేవి, అన్నపూర్ణ పాల్గొన్నారు.



సిఐకి అర్జీ ఇస్తున్న ఆర్యవైశ్య నాయకులు

హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-చీరాల

క్రరీస్ పాయింట్ వ్యాపారి కంచర్ల సంతోష్ ను హత్య చేసిన అదే ప్రాంతంలోని పండ్ల వ్యాపారులను కఠినంగా శిక్షించాలని చీరాల పరిధిలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం హత్య ఘటనకు నిరసనగా ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మరియు మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్‌ను సాయంత్రం నుండి స్వచ్ఛందంగా మూసివేశారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖరరావు, వేణు, పొత్తూరి సుబ్బయ్య, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, బ్రహ్మం, వేణుగోపాల్, బాలు, అమరా శివ తదితరులు పాల్గొన్నారు.